## ఆర్మీ జవాను ఆత్మహత్య



- కశ్మీర్‌లో ఘటన.. మృతుడు బాపట్ల జిల్లా చిన్నగంజాం వాసి

**చిన్నగంజాం, ఆగష్టు 22, ప్రభాతవార్త**

ఆర్మీలో క్లర్కుగా పనిచేస్తు_న్న బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలంలోని ములగానివారిపాలెం గ్రామానికి చెందిన అక్కల సూర్యప్రకాష్‌రెడ్డి(25) శనివారం సాయంత్రం కశ్మీర్‌లో విధులు నిర్వహిస్తున్న చోటే ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామానికి చెందిన అక్కల స్యతనారాయణరెడ్డికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుని తల్లి అతని చిన్నతనంలోనే మరణించింది. కుమారుడైన అక్కల సూర్యప్రకాష్‌రెడ్డి 2018లో ఆర్మీలో క్లర్క్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ప్రస్తుతం కశ్మీర్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. గత నెలలో సెలవుపై వచ్చిన సూర్యప్రకాష్‌రెడ్డి ఆగష్టు 6న ఇంటి నుండి బయలు దేరి కశ్మీర్‌కి వెళ్లి విధుల్లో చేరాడు. ఆగష్టు 7వ తేదీన తన సొంత గ్రామానికి చెందిన యువతి తనని వేదింపులకు గురిచేశారని స్థానిక చిన్నగంజాం పోలీసు స్టేషన్‌లో సూర్యప్రకాష్‌రెడ్డి మీద కేసు నమోదు అయింది. అది ఇలా ఉండగా శనివారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో క్యాంపుపైపునకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సహచరులు గమ నించి అధికారులకు తెలుపగా, వారు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోస్టుమార్టం అనంతరం ప్రత్యేక విమానంలో మృతదేహాన్ని బుధవారం ఉదయం విజయవాడ గన్నవరం చేర్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో గ్రామంలో విషాదచాయలు అలుముకు న్నాయి. గ్రామస్తులందరితో సరదాగా ఉండే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడనే విషయం తెలియడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. మృతుడిపై కేసు నమోదు చేసిన యువతి ఇద్దరూ ఇరుగుపొరుగు వారు కావడంతో గత రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారని ఇది నచ్చని యువతి తల్లిదండ్రులు ఒత్తిడి మేరకు యువతితో అక్రమంగా కేసు నమోదు చేయించారని అంతే కాక యువతి బంధువులు బెదిరించారని దీంతో ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని బంధువులు ఆరోపించారు. దీంతో పోలీసులు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 20మంది పోలీసులతో పికెట్ ఏర్పాటు చేశారు.



## 24న జరిగే సీఎం పర్యటనను జయప్రదం చేయండి

**ఒంగోలు సిటి, ఆగష్టు 22, ప్రభాతవార్త**



చీమకుర్తి పట్టణంలో ఈనెల 24వ తేదీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా జరిగే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, దర్శి మాజీఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డిల కాంస్య విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం, అనంతరం జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఒంగోలు ఎమ్మెల్యే, రీజనల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి వర్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు బుర్రా మధుసూదన్‌యాదవ్‌తో కలిసి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 24న జరిగే దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాలా హర్షనీయమని, ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఊరువాడా ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున జరి పారని తెలిపారు. గతంలో పార్టీకి సంబంధించిన కార్యక్రమాలను బూచేపల్లి సుబ్బారెడ్డి భుజాన వేసుకుని మోసిన వ్యక్తి అని తెలిపారు. ఇంఛార్జి మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ 24న జరిగే కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆలోచనల తీరు ప్రకాశం జిల్లాలో స్పష ఒగా కనపడుతుందని తెలిపారు. మున్సిపాల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ గతంలో చీమకుర్తి నగరంలో ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా జగన్‌మోహన్‌రెడ్డి చీమకుర్తి రావడం జరిగిందని, ఆ సందర్భంగా ప్రజా సం కల్ప యాత్ర వంద రోజులు పూర్తి అయిన సందర్భంలో పైలాన్ ఆవిష్కరించడం జరిగిందని తెలి పారు. ఈ విలేకర్ల సమావేశంలో కొండపి ఇంఛార్జి వరికూటి అశోక్‌బాబు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ మాదాసి వెంకయ్య, చీరాల వైసీపీ ఇంఛార్జి కరణం వెంకటేష్, పెద్దసంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

## నిరంతర పర్యవేక్షణ, సమర్ధ సేవల ద్వారానే మెరుగైన ఫలితాలు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు**




నిరంతర పర్యవేక్షణ, సమర్ధ సేవల ద్వారానే విద్యారంగంలో మెరుగైన ఫలితాలు సాధించగలమని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అన్నారు. ఎంఈఓలు, హెచ్‌ఎంలతో సోమవారం ఒంగోలులోని జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ తీరు, కన్‌సిస్టెంట్ రిథమ్స్, నాడు-నేడు చేపడుతున్న పనులపై ఈ సందర్భంగా కలెక్టర్ సమీక్షించారు. జగనన్న విద్యా కానుక కిట్లను పూర్తి స్థాయిలో విద్యార్థులకు పంపిణీ చేయడంతో పాటు యూనిఫామ్, బూట్లు, డిక్షనరీ, తదితర వస్తువులను విద్యార్థులు రెగ్యులర్‌గా వినియోగించుకునేలా పర్యవేక్షించాలని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులలో ప్రమాణాలు పెంచడానికి రాష్ట్రప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. విద్యార్థుల హాజరు తగ్గకుండా చూడాలని, ఈ విషయంలో ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ అసిస్టెంట్ల సహాయం తీసుకోవాలని దిశా నిర్ధేశం చేశారు. తరుచుగా పేరెంట్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. ఇప్పటికే నాడు-నేడు క్రింద చేపట్టిన అభివృద్ధి పనుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు చిన్నచిన్న మరమ్మత్తులు ఉంటే వెంటనే చేయించేలా పాఠశాలల హెచ్‌ఎంలు చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ఆర్ధికేతర అంశాలలో నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం చేయవద్దని కలెక్టర్ సూచించారు. నాడు-నేడు రెండో విడత పనులను వేగవంతం చేయాలని, ఇప్పటికే కేటాయించిన నిధులను సమర్ధంగా ఖర్చు చేయాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఏఎన్‌ఎం, మహిళా పోలీసు, ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌తో తరచుగా సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలవుతున్న తీరును వారానికి మూడు రోజుల చొప్పున ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు ఈ సమావేశంలో డీఈఓ విజయభాస్కర్, జడ్పీ సీఈఓ జాలిరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మర్ధన్ అలీ, డిప్యూటీ డీఈఓ అనితా రోజ్‌రాణి, జిల్లా పరిషత్ ఉప విద్యాశాఖాధికారి సామా సుబ్బారావు, ఇంజనీరింగ్ విభాగ ఏఈఈలు, డీఈఈలు, ఈఈలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి: ఎంపి మాగుంట


**ఒంగోలు టౌన్, ఆగష్టు 22,ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా పర్యటన విజయవంతం చేయాలని పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం చీమకుర్తిలో దివంగత శాసన సభ్యులు బూచేపల్లి సుబ్బారెడ్డి విగ్రహాలను ఆవిష్కరించిన అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని, సభ విజయవంతంలో పార్టీ నేతలు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని తెలియజేశారు.

## దళితుని ఆత్మహత్యకు వైసిపి నేతలే కారణం

**ఒంగోలు టౌన్, ఆగష్టు 22,ప్రభాతవార్త**



నెల్లూరు జిల్లాలో దళితుని ఆత్మ హత్యకు వైసిపి నేతలే కారకులని టిడిపి ఎస్‌సి సెల్ నాయకులు తీవ్ర స్థాయిలో ధ్వజమె త్తారు. స్థానిక ఎన్‌టిఆర్ భవన్‌లో ఎస్‌సి సెల్ పార్లమెంట్ అధ్యక్షులు చుండి శ్యామ్ మీడియాతో మాట్లాడుతూ కావలి మండలం ముసునూరు హరిజనపాలెంలో దళితుడు చేపల చెరువు నిర్వహిస్తుండగా అగ్రకులస్తులు ఆటంకాలు కల్పిస్తుండడంతో ఆర్థిక బాధలు భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడని, ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించి బాధ్యులను శిక్షించాలన్నారు. వైసిపి పాలనలో సంక్షేమ పధకాలు నిలిచిపోయి దళితులు ఇబ్బందులు పడుతుంటే, ఎలాగోలా అప్పులు చేసి వ్యాపారాలు చేసుకుంటున్న దళితుల ను వేధిస్తుండడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. విలేకర్ల సమావేశంలో ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు పసుమర్తి హగ్గయ్యరాజ్, మేరి రత్నకుమారి, ధర్నాసి బ్రహ్మానందం, వై శశికాంత్ భూషణ్, పాటిబండ్ల రాజశేఖర్, అట్లూరి వెంకటేశ్వర్లు, నారాయణ, కైలా శ్రీను పాల్గొన్నారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## దర్శిలో పట్టపగలు దారుణ హత్య



**దర్శి, ఆగష్టు 22, ప్రభాతవార్త**

దర్శిలోని కురిచేడు రోడ్డులో గల పెట్రోల్ బంకు సమీపంలో బొటుకు యల్లారావు అనే వ్యక్తి దారుణ హత్య ఘటన సోమవారం చోటు చేసుకుంది. ప్రత్యర్ధులే అతనిపై గడ్డపారతో పొడిచి చంపినట్లు సమాచారం. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత కొంతకాలంగా కురిచేడు రోడ్డులోని ఒక స్థలం విషయంలో వివాదం నడుస్తోందని గతంలో ఆ స్థలాన్ని బొటుకు యల్లారావు అనే వ్యక్తి వేరే వాళ్లకు తనకా రిజిస్ట్రేషన్ చేశాడని, అతను అసలు వడ్డీ చెల్లించకపోవడంతో సదరు వ్యక్తులు ఆస్థలాన్ని స్వాధీనం చేసుకుని కంచే వేయడం జరిగిందని, దీంతో యల్లారావు కోర్టును ఆశ్రయించాడని తెలుస్తుంది. కోర్టులో కేస్ నడుస్తున్న సమయంలో ఆ స్థలాన్ని శుభ్రం చేసి బాగుచేస్తున్న సమయంలో యల్లారావు అడ్డుపడ టంతో అతనిపై దాడి చేసి హత్య చేసి ఉంటారని స్థానికులు ఆరోపి స్తున్నారు. దర్శి డీఎస్పీ నారాయణ స్వామి రెడ్డి, సీఐ జే.రామకోటయ్య, ఎస్సై డి.రామకృష్ణలు సంఘ టన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మెరుగైన వైద్యసేవలు అందించేలా జీజీహెచ్‌ను అభివృద్ధిచేస్తాం

- కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్
- ఎమ్మెల్యే బాలినేని వెల్లడి

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు**



డిమాండ్‌కు తగినట్లుగా సమర్ధంగా వైద్య సేవలు అందించేలా ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రి(జీజీహెచ్)ని అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ చెప్పారు. సోమవారం ఆయన అధ్యక్షతన జీజీహెచ్‌లో ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ(హెచ్‌డీసీ) సమావేశం జరిగింది స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డితో కలిసి పలు అంశాలపై ఈ సందర్భంగా సమీక్షించారు. రోగుల నమోదు వివరాలు, మందుల లభ్యత, రక్త నిల్వలు, అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది తదితర అంశాలపై ఈ సమావేవంలో చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కోవిడ్ తగ్గినందున ఓపీ రిజిస్ట్రేషన్‌లు నెలకు 12వేల నుంచి 20వేలకు పెరిగాయని అన్నారు. నెలకు సుమారు రెండు వేల మైనర్ ఆపరేషన్లు, 350 మేజర్ ఆపరేషన్లు ఈ ఆసుపత్రిలో చేస్తున్నట్లు తెలిపారు. హైరిస్క్ కేసులను మాత్రమే గుంటూరు జీజీహెచ్‌కు రిఫర్ చేస్తున్నట్లు చెప్పారు. ఆసుపత్రిలో మందుల కొరత లేదని అన్నారు. అవసరమైన మందులను 48గంటలలోగా సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి తెప్పిస్తున్నట్లు కలెక్టర వివరించారు. డ్రగ్ స్టోర్‌లో లేని మందులను హెచ్‌డీఎస్ నిధులతో బయట కొనుగోలు చేసి రోగులకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన రోగులపై ఎలాంటి ఆర్ధిక భారం పడకుండా పూర్తిస్థాయి వైద్యం, మందులు అందేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఆసుపత్రిలో తగిన మోతాదులో రక్తనిల్వలు కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించామన్నారు. ఈ విషయంలో రెడ్‌క్రాస్, ప్రైవేటు బ్లడ్ బ్యాంకుల సేవలను కూడా వినియోగించుకోవాలని అన్నారు. రోగులకు అవసరమైన రక్తాన్ని ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన వైద్యులను నియమించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ అనుమతి లేకుండా గైర్హాజరవుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేదలందరికి మెరుగైన వైద్యం అందించడానికి రాష్ట్రప్రభుత్వం అధికప్రాధాన్యం ఇసో _ందని బాలినేని శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఒంగోలు జీజీహెచ్‌ను అన్ని విదాలుగా అబివృద్ధి చేస్తామని అన్నారు. ఆసుపత్రి అవసరాలు తీర్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈనెల 30న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడతల రజనీతో ఆసుపత్రిలో ప్రత్యేక సమావేశం నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఎం.రాఘవేంద్రరావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ భగవాన్ నాయక్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ సుధాకర్, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ రవి, ఒంగోలు మున్సిపల్ కమీషనర్ ఎం.వెంకటేశ్వరరావు, ఇతర కమిటీ సభ్యులు, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలకు పరిష్కారం చూపాలి

- జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు**



స్పందన అర్జీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. వాటిని పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల ఉన్నతాధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్పందన అర్జీల పరిష్కారంలో సహేతుకత ముఖ్యమని ఆయన పునరుద్ఘాటించారు. పిటిషన్‌లు రీ ఓపెన్ కాకుండా పరిష్కరించాలని చెప్పారు. స ్పందనలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా వస్తున్నందున వాటిని పరిష్కరించడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి అధికారులు స్పందన అర్జీలను పరిష్కరిస్తున్న తీరును జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆయన దిశా నిర్ధేశం చేశారు. తద్వారా జిల్లా కేంద్రంపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. దీనికి ముందుగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని కలెక్టర్ చేపట్టారు. ఫోన్ ద్వారా ప్రజలు ప్రస్తావించిన సమస్యలు, ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. మండలస్థాయి అధికారులతోనూ వీడియో కాన్ఫరెన్స్‌లో అప్పటికప్పుడే మాట్లాడి పరిష్కారానికి ఆదేశాలిచ్చారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, డీఆర్ఓ సరళావందనం, అధికారులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన కోసం ముమ్మరంగా ఏర్పాట్లు

- పరిశీలించిన మంత్రులు నాగార్జున, సురేష్



**చీమకుర్తి, ఆగష్టు 22, ప్రభాతవార్త**

ఈనెల 24న చీమకుర్తిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటిస్తుండగా ఏర్పాట్లు ముమ్మరంగా చేపడుతున్నారు. జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిలు అన్ని బాధ్యతలు దగ్గరుండి చూస్తుండగా సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు కార్యక్రమ విజయవంతానికి పూర్తి స్థాయిలో వారితో కలిసి పనిచేస్తున్నారు. బీవీఎస్ఆర్ కాలేజీ పక్కనే ఉన్న శిద్దా వారి ఖాళీ స్థలంలో బహిరంగ సభకు సంబంధించి భారీ డయాస్, పెద్దఎత్తున పందిళ్లు నిర్మిస్తున్నారు. హరిహరక్షేత్రం ఎదురుగా ఉన్న పొలాల్లో హెలిప్యాడ్ నిర్మాణం దాదాపుగా పూర్తయింది. బూచేపల్లి కళ్యాణ మండపం పక్కన వారి స్థలంలో దివంగత నేతలు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, బూచేపల్లి సుబ్బారెడ్డి కాంస్య విగ్రహాలను దిమ్మెలపై ఏర్పాటు చేసి ముసుగులు వేశారు. జిల్లా ఇంఛార్జి మంత్రి మేరుగ నాగార్జున, మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, వైసీపీ రీజనల్ పార్టీ ఇంఛార్జి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు బుర్రా మధుసూదన్‌యాదవ్ ఈ ఏర్పాట్లన్నంటిని సోమవారం పరిశీలించారు. అవసరమైన మేరకు కొన్ని సూచనలు చేశారు. విగ్రహాల ఏర్పాటు స్థలాన్ని, హెలిప్యాడ్ ప్రాంగణాన్ని చూశారు. కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ మలికాగర్గ్ పలు శాఖల అధికారులతో ఈ మూడు ప్రాంతాలను చూశారు. ప్రొటోకాల్ ప్రకారం ఎవరెవ్వరూ విధులు నిర్వహించాలన్న విషయాలపై వారితో బూచేపల్లి శివప్రసాదరెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా చీమకుర్తి తూర్పుబైపాస్ రోడ్డు నుండి ఉత్తర బైపాస్ వరకు సుమారు కోటి రూపాయల నిధులతో తారు రోడ్డు ఒక లేయర్ మంజూరు కాగా ఆదివారం అర్ధరాత్రి నుంచి ఈ పనులు ప్రారంభించారు. రిలయన్స్ పెట్రోల బంకు నుంచి పోలీసు స్టేషన్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించి భారీకేడ్లను ఏర్పాటు చేశారు. వారి వెంట ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు వైస్ ఎంపీపీ జేష్ఠా శ్రీనివాసరావు, నగర పంచాయతీ చైర్మన్ చల్లా అంకుల్, వైస్ చైర్మన్ బాపతు వెంకటరెడ్డి, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు కిష్టిపాటి శేఖర్‌రెడ్డి, పమిడి వెంకటేశ్వర్లు, నాలుగు మండలాలకు చెందిన వైసీపీ నాయకులు దుంపా చెంచిరెడ్డి, వాకా కోటిరెడ్డి, మండవ అప్పారావు, పలువురు పాల్గొన్నారు.

**సీఎం పర్యటనను ప్రేమతో విజయవంతం చేయండి**

**: బూచేపల్లి శివప్రసాదరెడ్డి**

ఈ నెల 24న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను ప్రతి పార్టీ కార్యకర్త ప్రేమతో విజయవంతం చేయాలని దర్శి మాజీ ఎమ్మెల్యే, సీఎం పర్యటన నిర్వాహకులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి కోరారు. ఆయన బూచేపల్లి కళ్యాణ మండపంలో పట్టణంలోని వార్డు, సచివాలయ కార్యదర్శులు, పట్టణంలోని వాలంటీర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మూడేళ్లలో విజయవంతమైన పాలన అందించిన మన ప్రియతమ ముఖ్యమంత్రి తొలిసారిగా చీమకుర్తి వస్తున్నారని, వారికి ఘన స్వాగతం పలకాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. వార్డు కౌన్సిలర్లు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వాలంటీర్లు, మెప్మా సిబ ్బందికి ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి పర్యటనకు ఆహ్వానం తెలపాల్సిందిగా కోరారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబు మాట్లాడుతూ దివంగత మహానేతలు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, బూచేపల్లి సుబ్బారెడ్డిల కాంస్య విగ్రహాలు ఆవిష్కరణ కావడం ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆ అవకాశం లభించడం అదృష్టమని అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు ధన్యవాదాలు తెలపాల్సిందిగా కోరారు.







## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- తోకపల్లి గ్రామంలో మూడో రోజు గడపగడపకు మన ప్రభుత్వకార్యక్రమం
- రాష్ట్రపురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

**పెద్దారవీడు, ఆగష్టు 22, ప్రభాతవార్త**



రాష్ట్రంలో జనరంజక పాలన సాగుతుందని మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని తోకపల్లి సచివాలయం పరిధిలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. సర్పంచ్ మల్లీశ్వరితో కలసి 80 కుటుంబాలను కలిసి ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలు, మూడేళ్లుగా ఆయా కుటుంబాలకు కలిగిన లబ్దిని వివరించారు. స్థానికంగా సమస్యలు ఏవైనా ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారా నికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పతకాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్న పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం మంచి చేస్తుంటే టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు అసూయతో కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నాయని మండి పడ్డారు. అధికారంలోకి రాలేమని తెలిసి జగన్‌ను ఎలాగైనా గద్దెదించాలన్నలక్ష్యంతో పనిచేస్తున్నాయని అన్నారు. అధికారంలో ఉండగా ప్రజల సంక్షేమం గురించి వారు ఏనాడు ఆలోచించలేదన్నారు. టీడీపీ హయాంలో కేవలం కలహాలకే పరిమితం అయ్యారని, అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. వైసీపీ అధికారం లోకి వచ్చాక సంక్షేమం, అభివృద్ధిని పరుగుపెట్టిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, గొండ్రలకొండా తిరుమల నాథ్ స్వామి, ఆలయం చైర్మన్ దుద్యాల వెంకటరెడ్డి, సర్పంచ్‌లు అంగిరేకుల ఆదినారాయణ యాదవ్, ఎరువ వెంకటరెడ్డి(చిన్నోడు), బలుసుపాటి నాగరాజు, స్థానిక వైసీపీ నాయకులు నరాల రామచంద్ర యాదవ్, ఉప్పలపాటి పెద్ద కాశయ్య, మండలసోషల్ మీడియా కన్వీనర్ సొంటి నాగార్జున రెడ్డి, అల్లు వెంకటేశ్వరరెడ్డి(డీలర్), మారం రెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీడీఓ జయరామ్ నాయక్, డిప్యూటీ తహశీల్దార్ డీవీ కృష్ణారెడ్డి, అగ్రికల్చర్ అధికారి బుజ్జిబాయ్, హార్టికల్చర్ అధికారి ఆదిరెడ్డి, ఏపీఓ సాంబశివుడు, ఏపీఎం శ్రీనివాస రావు, వీఆర్వో బేబి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, సచివాలయ సిబ్బ ంది, వాలంటీర్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.





## తొలగించిన పెన్షన్‌లు పునరుద్ధరించాలి

**: కలెక్టర్‌కు వినతి**

**ఒంగోలు టౌన్, ఆగష్టు 22, ప్రభాతవార్త**



ఆగష్టు మాసంలో తొలగించిన 95వేల సామాజిక భద్రత పెన్షన్‌లు పునరుద్ధరిం చాలని కోరుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సురేష్ సోమవారం స్పందన హాలు ఎదుట జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కరోనా కష్టాల నుండి దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు కోలుకోలే దని, తమ ఆర్థికస్థితి పట్ల దయఉంచి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.


## న్యూస్ కంట్రీబ్యూటర్లు కావలెను

జర్నలిజం పట్ల ఆసక్తి కలిగి ఇంటర్మీడియెట్ కనీస విద్యార్హత కలిగిన అబ్యర్థుల నుండి క్రింది ప్రాంతాల్లో న్యూస్ కంట్రీబ్యూటర్లు(విలేకర్లు)గా పని చేయుటకు దరఖాస్తులు కోరడమైనది.

న్యూస్ కంట్రీబ్యూటర్లు కావల్సిన ప్రాంతాలు

- కందుకూరు మున్సిపాలిటీ ◆ కందుకూరు రూరల్
- చీరాలటౌన్ ◆ చీరాలమునిసిపాలిటి ◆ జె పంగులూరు
- చీరాలరూరల్ ◆ పర్చూరు ◆ కారంచేడు ◆ యద్దనపూడి
- మర్రిపూడి ◆ ఇంకొల్లు ◆ గిద్దలూరు రూరల్
- మార్కాపురం మునిసిపాలిటి ◆ మార్కాపురం రూరల్

ఆసక్తి గల వారు మా కార్యాలయంలో ఈ నెల 25 వతేది (బుధవారం) జరిగే ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.
పూర్తి వివరములకు సంప్రదించాల్సిన నెం : 9848997051

తెలుగు జాతీయ దినపత్రిక వార్త

వార్త కార్యాలయం, రామ్‌నగర్ 9వ లైను, ఒంగోలు

## కొప్పెరపాడుపాడులో రెండవ రోజు ఆప్యాయతల నడుమ సాగిన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం




**బల్లికురవ ,ఆగస్టు 22,ప్రభాతవార్త**
బల్లికురవ మండలం కొప్పెరప్పాడు గ్రామంలో రెండవరోజైన సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యాక్రమం ప్రజల ఆప్యాయతల నడుమ గింది. ఈ సందర్బంగా రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ మరియు అద్దంకి నియోజక వర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృషచైతన్య మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికాన్ని పారద్రోలి ప్రతి పేదకుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహనరెడ్డి సుపరిపాలన అందిస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు గడప గడపకు అందిచిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డికే దక్కిందని వివక్షతకు లతావులేకుండా సచివాలయ వ్యవస్థద్వారా ఏ ఒక్కరి సిఫారు స్లతో పనిలేకుండా గడప గడడపకు చేర్చడం జరుగుతుందన్నారు . గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం బల్లికురవ మండలం కొప్పెరప్పాడు గ్రామంలో స్థానిక నాయకులు అధికారులతో కలసి బాచిన కృష్ణచైతన్య పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులు నాయకులు వాలంటీర్లు తో గడప గడపకు వెళ్ళిన కృష్ణ చైతన్యకు స్థానికులనుండి ఘన స్వాగతం లభించింది. ప్రతి ఇంటికి గత మూడేళ్ళగా ఆయా కుటుంభాలకు ప్రభుత్వ పథకాలనుండి చేకూరిన లబ్దిని పదకాల వారిగా వివరిస్తూ పర్యటించారు. ప్రభుత్వ పనితీరుగురించి అడిగితెలుకున్నారు. సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల పనితీరు, తదితర వివరాలను అడిగి తెలుకున్నారు. ప్రభుత్వ పనితీరు, వాలంటీర్ల ౹సవల పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వినర్ చింతల పేరయ్య, గ్రామనాయకులు మక్కెన రామారావు, మండల నాయకులు అధికారులు బాచిన కృష్ణచైతన్య యూత్ సభ్యులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన పోరాట యోధుడు శేఖర్‌కు సముచిత స్థానం

**- మండల విద్యాశాఖ అధికారి వేమవరపు కోటేశ్వరరావు**

**- ఏపీటీఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షులు అమృతపూడి శేఖర్ బాబుకు ఏల్చూరు ఉన్నత పాఠశాలలో ఘనసన్మానం**




**అద్దంకిరూరల్ , ఆగస్టు 22, ప్రభాతవార్త**
తన వృత్తిలో నిబద్దతతో పనిచేయడమే కాకుండా న్యాయమైన కోర్కెల సాధనలో అలుపెరుగని శాంతియుత పోరాటాన్ని సాగించి విజయం సాదించేవరకు విశ్రమించన సీనియర్ ఉపాద్యాయులు అమృతపూడి శేఖరబాబును ఏపీటీఎఫ్ ఉపాద్యాయ సంఘనూతన బాపట్ల జిల్లా అధ్యక్షులుగా ఎనుకోవడం సముచిత స్థానం ఇచ్చినట్లవుతుందని మండల విద్యాశాఖ అధికారి వేమవరపు కోటేశ్వరరావు అన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన శేఖర్‌బాబును సోమవారం ఏల్చూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సహచర ఉపాద్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి వేమవరపు కోటేశ్వరరావు మాట్లాడుతూ శేఖరబాబు సంతమాగులూరు మండలంలో పలు పాఠశాలల్లో పనిచేసి ఆయా పాఠశాలల అభివృద్దికి నిరంతరం కృషిచేశారన్నారు. అంతేకాకుండా ఉపాద్యాయున న్యాయమైన కోర్కెల సాధన పోరాటంలోనూ న్యాబద్దంగా శాంతియుతంగా గాంధేయ మార్గంలో ఫలితం రాబట్టడం శేఖర్‌బాబు నైజంగా తాను గుర్తించానన్నారు. కుందుర్రు పాఠశాల ప్రధానోపాద్యాయులు ఆనందకుమార్ మాట్లాడుతూ చిత్తశుద్దితో పనిచేసే వ్యక్తి పదవులకే అలంకారం అవుతాయన్నారు. ఏల్చూరు ఉనత్న పాఠశాల ప్రధానోపాద్యాయయులు దారాబాలయ్య మాట్లాడుతూ పాఠశాలల అభివృద్దిలోనూ ఉపాద్యాయుల సమస్యల పరిష్కారం లోనూ ఐఖ్యతతో పనిచేయడం శేఖరబాబుకు వెన్నతో పెట్టిన విద్యలాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాద్యాయులు ప్రతాపరెడ్డి, ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు వెలుగొండారెడిఒడ, ఏలీషా తదితరులు పాల్గొన్నారు.

## ఏబీసీ సాగునీటి సమాచారం



**అద్దంకిరూరల్ ,ఆగస్టు 22, ప్రభాతవార్త**
నాగర్జున సాగర్ ఆయకట్టు లోని అద్దంకి బ్రాంచికెనాల్ బాపట్ల జిల్లా సరిహదు 18/0 మైలు వద్ద నీటి విడుదల పరమాణాల వివరాలు తేదీ 18/0 కు చేరవలసిన నీటి పరిమాణంచేరుతున్న నీటిపరిమాణంమెత్తం బాపట్లజిల్లాలో సాగువిస్తీర్ణం(ఎకరాల్లో)22,/08/22 1750 692 1,74000

## వ్రత పూజా వేడుకల్లో ఎమ్మెల్యే



**జె.పంగులూరు , ఆగస్టు, 22 ప్రభాతవార్త**
అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ సోమవారం మండలంలోని ముప్పవరం గ్రామములో ఇంటూరి హనుమంతరావు గృహంలో జరిగిన సత్యనారాయణ వ్రత పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. హనుమంతరావు, లక్ష్మీపార్వతి, దంపతుల కుమారుడు సాయి కృష్ణ, హైమావతిల వివాహా రెండు రోజుల క్రితం జరుగగా, వ్రత వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ వేడుకలకు హజరై నూతన దంపతలను రవికుమార్ ఆశ్వీరదించారు.

## గృహ ప్రవేశ వేడుకల్లో చైతన్య



**అద్దంకి , ఆగస్టు, 22 ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి, శాప్‌నెట్ చైర మ్న్ బాచిన కృష్ణచైతన్య అద్దంకి పట్టణంలో జరిగిన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్నారు. సోమవారం అద్దంకి పట్టణంలోని విశ్వభారతి పాఠశాలసమీపంలో ఉపాధ్యాయుడు పూర్ణచంద్రరరావు గృహ ప్రవేశ శుభకార్యాన్ని నిర్వహించగా, ఆ కార్యక్రమానికి చైతన్య హజరైయ్యారు. ఆయన వెంట వైస్ చైర్మన్ పద్మేష్, సందిరెడ్డి రమేష్,నర్రావుల ఏడుకొండలు,గూడశ్రీనివాసరెడ్డి,స్వర్ణవంశీకృష్ణ,టీచర్ సాంబశివరావు,ఆదినారాయణ,వడ్లవల్లిఆంజనేయులు,బన్ను,వెజండ్లఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**కొరిశపాడు , ఆగస్టు, 22 ప్రభాతవార్త**
మండలంలోని పమిడిపాడులో సాంఘిక సంక్షేమ వసతి గృహం నందు పేరం బాబురావు, జ్ఞాపార్దం ఆయన కుమారుడు పేరం సతీష్‌బాబు, పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ బుక్స్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్బంగా హాస్టల్ వార్డన్ ప్రభుదాసు మాట్లాడుతూ హాస్టల్‌లోని విద్యార్థులకు దాతలు అందిస్తున్న సహకారం మరువ లేదని ఈ సహాకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సతీష్‌బాబు కుటుంబసభ్యులు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కడపరాజుపల్లిలో పాఠశాల నిర్మాణానికి ఎంపీపీ గుమ్మా పద్మజ భూమిపూజ



**పెద్దదోర్నాల, ఆగస్టు 22, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల మండలం కడపరాజుపల్లి గ్రామంలో నాడు-నేడు పథకంలో నిర్మించనున్న ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపనలో భాగంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో పెద్దదోర్నాల మండల పరిషత్ అధ్యక్షురాలు గుమ్మా పద్మజ భూమి పూజ చేశారు. కడపరాజుపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వసతుల లేమితో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఎంపీపీ గుమ్మా పద్మజ, భర్త గుమ్మా ఎల్లేష్ స్పందించి పాఠశాల నిర్మాణానికి స్థలం ఇచ్చేందుకు దాతలు ముందుకొస్తే పాఠశాల నిర్మాణానికి మంత్రి ఆదిమూలపు సురేష్ సహకారంతో కృషిచేస్తానని హామీఇచ్చారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నిధులు మంజూరు చేయించారు. దీంతో స్పందించిన కడపరాజుపలి ్ల గ్రామానికి చెందిన దాత ముందుకు వచ్చి స్థలం సమకూర్చడంతో నాడు-నేడు పనులతో పాఠశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మా పద్మజ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం జగనన్న ప్రభుత్వం నాడు-నేడు పథకంతో పాఠశాలలు ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దర్శనం నాగయ్య, పాఠశాల చైర్మన్ గోనుగంట్ల పోలురాజు, వైస్ చైర్మన్ ముండ్ల మరియమ్మ, వైకాపా బూత్ కమిటీ కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి, వైకాపా నాయకులు సింగా నాగేశ్వరరావు, గోనుగుంట్ల పోలయ్య, బత్తుల అంజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెన్నం కోటేశ్వరరావు, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హజరైన ఎమ్మెల్యే




**అద్దంకి ,ఆగస్టు, 22 ప్రభాతవార్త**
అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ సోమవారం పలు వివాహా వ్రత శుభకార్యల్లో పాల్గొన్నారు. తిమ్మాయిపాలెంలో తోకల విష్ణుమూర్తి విజయ దంపతుల కుమారుడు వెంకట సుబ్రమణ్యం, కళ్యాణిల వివాహా జరుగుగా, సోమవారం వ్రత పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్ని నూతన దంపతులను ఆశ్వీరదించారు. మండలంలోని గోవాడ గ్రామములో మన్నెం వంశీకృష్ణ నూతన గృహా ప్రవేశ పూజా కార్యక్రమ వేడుకలలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు.

### కొటిలింగం పరామర్శించిన ఎమ్మెల్యే



**అద్దంకిరూరల్ , ఆగస్టు, 22 ప్రభాతవార్త**
అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ సోమవారం సంతమాగులూరు మండలంలోని ఏల్చూరు గ్రామానికి చెందిన నక్కా చినకోటిలింగం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన ఆదివారం గుండెపోటుతో మృతిచెందారు. ఈ సందర్బాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట మండల, గ్రామ, తెలుగుదేశంపార్టీనాయకులు ఉన్నారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన వివరాలు

**అద్దంకి , ఆగస్టు, 22 ప్రభాతవార్త :**
అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ మంగళవారం నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు ఆయన కార్యాలయ ప్రతినిధి కుక్కపల్లి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 6గంటలకు జార్లపాలెం, 6.30లు అద్దంకిలోని ఎన్‌టిఆర్ నగర్, 7.00గంటలకు పి.గుడిపాడు, 7.30లు చందలూరు గ్రామాల్లో జరిగే కార్యక్రమాలలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

## నేర పరిశోధనలో అవార్డు అందుకున్న కమలాకర్

**- క్లిష్టమైన 6 కేసులను చేధించిన వైనం**

**- ఉన్నతాధికారుల నుండి కమలాకర్‌కు ప్రశంసలు**



**అద్దంకి , ఆగస్టు, 22 ప్రభాతవార్త**
అద్దంకి ఎస్.ఐ.గా పనిచేస్తూ పలు కేసుల పరిశోధనలో ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు కమలాకర్‌కు బాపట్ల జిల్లా ఎస్.పి. వకూల్ జిందాల్ సోమవారం ఉత్తమ ప్రతిభ అవార్డును అందజేశారు. జిల్లా కేంద్రంలో జరిగిన పోలీసుల ప్రత్యేక సమావేశ సందర్భంగా ఎస్.ఐ. కమలాకర్‌కు ఉత్తమ ప్రతిభ అవార్డును ఎస్.పి. అందజేశారు. అద్దంకి ఎస్.ఐ.గా కమలాకర్ పనిచేసిన కాలంలో పలు దొంగతనాలు, దారిదోపిడి సంబంధించిన క్లిష్టమైన కేసులలో ఆయన నేరపరిశోధనలో చూపిన చొరవ, చాకచక్యం, దొంగలను గుర్తించడం, అపహరణకు గురైన సొమ్మును రికవరీ చేయడంలో ఆయన శైలిలో ప్రతిభ కనపరిచారు. మొత్తం 6కేసులలో కమలాకర్ ఎస్.ఐ. దొంగతనానికి పాల ్పడిన వారిని గుర్తించడంలో ఆయన చేసిన కృషికి ఉన్నతాధికారులు ప్రశంసిండమేకాక, ప్రతిభ పత్రాన్ని కూడ అందజేసారంటే ఆయన నేరపరిశోధన ఏవిధంగా వుందో అధికారులు గ్రహించి ప్రశంసించారు. అద్దంకిలో ఎస్.ఐ.గా సమయంలో గోవాడకు చెందిన ఒక వ్యక్తినుండి ఆటోలో ప్రయాణికులుగా ప్రయాణించి, బంగారు వుంగరం, అపహరించి ఆ ప్రయాణికుని చక్రాయపాలెం వద్దనే ఆటో దించివేసి పరారుయ్యారు. ఈ దోపిడికి పాల్పొడినవారు ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన వారు కావడం, వారందరిని గుర్తించడం, కమలాకర్ నేరపరిశోధనలో చూపిన చొరవకు ఒక తార్కాణం. అదే విధంగా కాకానిపాలెంలో ఒక వృద్ధురాలు మెడలో నుంచి బంగారు చైన్, కుంకుబాడు గ్రామములో ఆరుబయట నిద్రస్తున్న బంగారం అపహరణ కొత్తూరులో జరిగిన దొంగతనం, బ్రాందిషాపుల వద్ద నేరాలు చేసి ద్విచక్రవాహనాలను అపహరించిన సంఘటనలలో నేరాలకు పాల్పడిన దొంగలను గుర్తించి ఆయా సొత్తును రికవరీ చేయడం ఆయన పనితీరుకు ఒక నిదర్శనం. ఈ నేర పరిశోధన నేపద్యంలో ఎస్.ఐ. కమలాకర్‌కు ఉత్తమ నేరపరిశోధనలో అవార్డు అందుకున్నారు. ప్రస్తుతం ఎస్.ఐ. కమలాకర్ బాపట్లలోని సిసిఎస్ విభాగంలో పనిచేస్తున్నారు. కమలాకర్‌కు నేరపరిశోధనలో ప్రత్యేక గుర్తింపు రావడం, ఉన్నతాదికారుల ప్రశంసలతోపాటు ఉత్తమ అవార్డు పత్రాన్ని అందుకోవడం పట్ల పలువురు అభినందిస్తున్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేసిన జిల్లా ప్రత్యేకాధికారి





**కొండపి, ఆగస్టు 22, ప్రభాతవార్త**
కొండపి మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను, అంగన్‌కేంద్రాలను జిల్లా స్థాయి గ్రామ, వార్డు సచివాలయ ప్రత్యేకాధికారి కిరణ్‌కుమార్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పలు పాఠశాలలు, వైద్యశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. సామాజిక ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్యం, మందులను తనిఖీ చేశారు. కొండపిలోని డాక్టర్ భక్తవత్స లంతో మాట్లాడుతూ వైద్యసేవలను, వివరాలను తెలుసుకుని సంతృప్తి వ్యక ్తం చేశారు. స్థానిక ఉన్నతపాఠశాలలో విద్యార్థులను అడిగి మధ్యాహ్న భోజన పథకం, పాఠశాల నిర్వహన తరగతుల నిర్వహణ అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిస్థితులు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. అలాగే పెట్లూరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి వైద్య సేవలలోని సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మండలంలోని కోవిడ్ వ్యాక్సినేషన్ ప్రక్రియ ఏ విధంగా జరుగుతున్నది అడిగి తెలుసుకున్నారు. కరోనా సమయంలో ఎంతశాతం నమోదు అయింది అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సకాలంలో ప్రజలకు సేవలకు అందించేందుకు అందుబాటులో ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్‌బాబు, సీహెచ్‌ఓ కృష్ణంరాజు, వైద్య సిబ్బంది ఉన్నారు. పెట్లూరు పంచాయతీలో పారిశుధ్యం అధ్యాన్నంగా ఉండగా దానిని కూడా పరిశీలించి అధికారులకు సూచనలు చేస్తే బాగుండేదని ఆయా గ్రామస్తులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

### వీధిలైట్లు మరమ్మత్తులు చేయించిన సర్పంచ్



**లింగసముద్రం, ఆగస్టు 22, ప్రభాతవార్త**
మండలంలోని చిన్నపవని గ్రామంలో మరమ్మత్తులకు గురైన వీధిలైట్లను స్థానిక సర్పంచ్ దామ సీతారామయ్య సోమవారం బాగు చేయించారు. సత్యనారాయణపురం చిన్నపవని గ్రామాల్లో ఎలక్ట్రికల్ సహాయకుల ద్వారా వీధి లైట్లు మొత్తాన్ని ఆధునీకరణ చేశారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి



**పొదిలి టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త**
అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. పొదిలి నగర పంచాయతీలోని 5,6వార్డులలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. 60సంవత్స రాలు నిండిన అర్హులకు పింఛన్లు, విద్యార్థుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. గడపగడపకు తిరుగుతూ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ అవ్వా బాగున్నారా తాత బాగున్నావా అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ వార్డులో పర్యటించారు. వీరితో పాటు వైసీపీ మండల కన్వీనర్ ఆదిమూలపు శ్రీనివాసరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, పొదిలి ఏఎంసీ చైర్మన్ జి.కోటేశ్వరి శ్రీనివాస్, నాయకులు గొలమారి చెన్నారెడ్డి, ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్, మహిళా నాయకురాలు నూర్జహాన్‌బేగం, పలువురు నాయకులు ఉన్నారు.

## 23,24వ తేదీల్లో ఆధార్ ప్రత్యేక డ్రైవ్

**కొనకనమిట్ల, ఆగస్టు 22, ప్రభాతవార్త**
కొనకనమిట్ల సచివాలయంలో ఆధార్ నమోదు కోసం 23,24వ తేదీల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఆర్.జనార్ధన్ తెలిపారు. ఐదు సంవత్స రాల నుండి 15 సంవత్స రాలు నిండిన పాఠశాల విద్యార్థుల కోసం ఉచితంగా పేరు నమోదు చేసుకునేందుకు ఈ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బయోమెట్రిక్ నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని పంచాయతీలకు సంబంధించిన అర్హులైన 5 నుంచి 15సంవత్స రాల లోపు వారందరూ నమోదు చేసుకోవచ్చున్నారు.

## 27న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**కొనకనమిట్ల, ఆగస్టు 22, ప్రభాతవార్త**
కొనకనమిట్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 27వ తేదీన మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మూరబోయిన మురళీకృష్ణ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ ఆర్.జనార్ధన్ తెలిపారు. 11గంటల నుండి ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని కోరారు.

### డీలర్ కొండారెడ్డి కుమారుడు రిసెప్షన్‌కు హాజరైన మాజీ ఎమ్మెల్యే ఉడుముల

**కొనకనమిట్ల, ఆగస్టు 22, ప్రభాతవార్త**
మండలంలోని నాగిరెడ్డిపల్లిలో చౌకధరల దుకాణ డీలర్ నాగిరెడ్డి కొండారెడ్డి కుమారుడు వెంకట ప్రతాప్ వివాహ రిసెప్షన్‌కు సోమవారం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మూరబోయిన మురళీకృష్ణ, జడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, నాయకులు బైరెడ్డి కొండారెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ మూరా శంకర్‌రెడ్డి, నాయకులు గురవయ్య, సర్పంచ్ బైరెడ్డి శివమ్మ, నాగేశిరెడ్డి, పలువురు నాయకులు, డీలర్లు, అధికారులు హాజరయ్యారు.

## ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని అందించడమే జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం




**లింగసముద్రం, ఆగస్టు 22, ప్రభాతవార్త**
రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించి వారిని ఆర్థికగా నిలిచేలా చేయడమే ముఖ్యమంత్రి ఉద్దేశమని కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తిమ్మారెడ్డిపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ప్రత ఇంటికి తిరిగి సంక్షేమ పలాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలను ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయా లేదా అని వాకబు చేశారు. పలువురు మహిళలు తమ సమస్యలు ఆయనకు విన్నవించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అదికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఆర్.బ్రహ్మయ్య, ఎంపీడీఓ కే.శ్రీనివాసులు, వ్యవసాయశాఖ ఏడీఏ శేషగిరిరావు, పలువురు అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ నాయకులు కేసంరెడ్డి కృష్ణారెడ్డి, పిచ్చపాటి తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి :**
మండలంలోని తిమ్మారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరుగుతుండగా సమీపంలో ఉన్న పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థుల మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డులు ఎక్కడని ఉపాధ్యాయులను అడగగా వారి నుండి సరైన సమాధానం రాకపోవడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఈ పాఠశాలలో 70మంది విద్యార్థులు ఉండగా ఇప్పుడు 20 మంది మాత్రమే ఉండటం ఎంటని ఎంఈఓను ప్రశ్నించారు. సక్రమంగా పనిచేయని వారికి మెమోలు జారీ చేయాలని ఆయన ఆదేశించారు. తదుపరి అక్కడే ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు.

## వినాయక ఉత్సవాలకు పోలీసు అనుమతి తప్పనిసరి

**కొండపి, ఆగస్టు 22, ప్రభాతవార్త**
ఈనెల 31వ తేదీ నుండి జరిగే వినాయక చవితి వేడుకలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా కావాలని కొండపి సీఐ శ్రీనివాసరావు సూచించారు. 31 జరగనున్న వినాయక చవితి ఉత్స వాలను పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు, నాయకులు,గ్రామ పెద్దలతో స్థానిక పోలీసు స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు చర్యలుగా వినాయక పందిళ్ల వద్ద ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు జరగకుండా ఎక్కువ మందితో కమిటీలుగా ఏర్పడి వారి వివరాలు పోలీసు స్టేషన్‌లో అందించాలని అక్కడ జరిగే ఏ కార్యక్రమానికైనా వారే బాధ్యత వహించాలని ఆయన సూచించారు. ప్రైవేటు స్థలాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయాలనుకుంటే సంబంధిత స్థల యజమానిలేదా సంబంధిత విభాగ అధికారి అనుమతితీసుకోవాలన్నారు. అగ్నిమాపక, విద్యుత్ శాఖల అనుమతి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండపి ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు.

## పారిశుధ్యకార్మికులకు సత్కారం




**ఉలవపాడురూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త**
ఉలవపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం జాతీయ స్థాయిలో కాయకల్ప రన్నరప్ అవార్డు గెలుచుకున్న సందర్భంగా సోమవారం ఆసుపత్రి ఆవరణలో ఇంఛార్జి వైద్యాధికారి డాక్టర్ సతీష్‌బాబు ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో వైద్యాధికారి మాట్లాడుతూ జాతీయ స్థాయి టీమ్ రాష్ట్రంలో అన్ని ఆసుపత్రులు సందర్శించి ఆసుపత్రుల్లో పరిశుభ్రత, పచ్చదనం, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట ప్రామాణికంగా స్కోర్ నిర్ణయిస్తారని, అందులో మన ఆసుపత్రి సాధించిన స్కోర్ ఆధారంగా రాష్ట్రంలో అన్ని ఏరియా వైద్య శాలలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల కేటగిరిలో రన్నరప్ అవార్డు ప్రకటించారని తెలియజేశారు. ఈ అవార్డు కింద ఆసుపత్రికి పది లక్షల రూపాయలు అందిస్తారని తెలిపారు. పారిశుధ్య కార్మికులు నిరంతరం కష్టపడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తున్నారని, వారు లేకపోతే ఈ అవార్డు లేదని, అందుకే ఈ అవార్డును పారిశుధ్య కార్మికులకు అంకితం ఇస్తున్నామని ఆయన తెలిపారు. గౌరవ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి సహకారం, స్థానిక నాయకుల సహకారంతో వచ్చే సంవత్స రం విన్నర్ అవార్డు గెలుచుకోవడానికి ప్రయత్నం చేస్తామని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా శానిటేషన్ సిబ్బందికి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, డాక్టర్ అంజలి, డాక్టర్ షీమా, వైద్య సిబ్బ ంది తదితరులు పాల్గొన్నారు.


## ఉరివేసుకుని యువతి మృతి




**ఉలవపాడు రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త**
మనస్థాపం చెంది ఓ యువతి ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతిచెందిన సంఘటన ఉలవపాడులో సోమవారం జరిగింది. ఉలవపాడు గ్రామానికి చెందిన కుంచాల భార్గవి(19) అను ఆమె తనను ప్రేమించిన యువకుడు పెల్లి చేసుకోనని చెప్పడంతో మనస్థాపం చెంది తన ఇంటిలోని ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని మరణించింది. సంఘటన స్థలాన్ని కందుకూరు సీఐ, ఉలవపాడు ఎస్సై పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముఖ్యమంత్రి చీమకుర్తి పర్యటనను జయప్రదం చేయండి

**- ఏపీ రెడ్డికార్పోరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి**



**వెలిగండ్ల, ఆగస్టు 22, ప్రభాతవార్త**
ఈనెల 24వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చీమకుర్తి రానున్న సందర్భంగా ఆ కార్యక్రమాని ్న జయప్రదం చేయాలని కనిగిరి వైసీపీ శ్రేణులకు ఆంధ్రప్రదేశ్ రెడ్డి కార్పోరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహావిష్కరణ బూచేపల్లి సుబ్బారెడ్డిల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రానున్న రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సభను జయప్రదం చేయాలని కనిగిరి నియోజకవర్గం ఆరు మండలాల నుంచి కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

**సంతనూతలపాడు, ఆగస్టు 22, ప్రభాతవార్త**
మద్దిపాడు మండలం గుండ్లాపల్లి సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ప్రమాదంలో గాయపడి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సదరు వ్యక్తి మృతిచెందినట్లు ఎస్సై శ్రీరామ్ తెలిపారు. బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం తిమ్మన్నపాలెం గ్రామానికి చెందిన రామారావు(42) గుండ్లాపల్లి సమీపంలో ప్రమాదంలో గాయపడ్డాడు. మొదట ఇతనిని చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. తదుపరి మెరుగైన చికిత్స కోసం గుంటూరు ఆసుపత్రికి తరలించారు. ఏఎస్సై కృష్ణ శవపంచనామ నిర్వహించి కేసుదర్యాప్తు చేస్తున్నారు. గుంటూరు ఆసుపత్రి నుండి మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

## భీమవరం దళితులకు న్యాయం చేయాల్సిందే

### - నీలం నాగేంద్ర డిమాండ్

**ఒంగోలు టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త**

భీమవరం దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర మీడియాతో మాట్లాడుతూ 1969లో భీమవరం మాలపల్లెపై అదే గ్రామంలోని, ముప్పాళ్ళ అగ్ర కులస్తులు దాడి చేశారని, ఇద్దరు మాలలు ప్రాణాలు



కోల్పోగా బాధితుల పక్షాన న్యాయం కోరగా ప్రభుత్వం పల్లెలోని 145 మంది మాలలకు 2 ఎకరాల చొప్పున దేవరంపాడు గ్రామంలో 290 ఎకరాల భూమి మంజూరు చేసిందని,దూరం అయినా మాలలు వ్యయ ప్రయాసలతో భూములు సాగు చేసుకుంటుంటే వివాదాలు సృష్టించారని, న్యాయం కోసం మాలలు దశాబ్దాలు పోరాడాల్సి వచ్చిందని, మాలలకు అనుకూలంగా ఏడు మాసాల క్రితం హైకోర్టు తీర్పు వెలువరిస్తే దానిని అమలు చేయడం లేదన్నారు. ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జంగ్రాజుపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ ఆజాదీకా అమృత్ మహోత్సవ్ తరుణంలోను కబ్జాకు గురైన భూములు తిరిగి ఇప్పించాలని దళితులు వేడుకుంటున్నారని, ఇకనైనా పాలకులు రాజ్యాంగ స్ఫూర్తితో దళితుల పక్షాన నిలిస్తే సమాజం హర్షిస్తుందన్నారు. కార్యక్రమంలో బాధిత దళితులతో పాటు ప్రజా సంఘాల నాయకులు పొటికలపూడి జయరామ్,ఏలూరి శ్రీనివాసరావు,కంకణాల నాగరాజు, దేవరపల్లి రమణయ్య పాల్గొన్నారు.

### ఆకుపాటి ఆధ్వర్యంలో

## మెగాస్టార్ 67వ పుట్టిన రోజు వేడుకలు

**పామూరు టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త**



పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 67వ పుట్టిన రోజు వేడుక పామూరు పట్టణంలోని మెగా అభిమానులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ మాట్లాడుతూ సాధారణ నటుడిగా సినీ ప్రస్థానాన్ని ప్రారంభించిన చిరంజీవి నేడు ఎంతో మందికి ఆదర్శప్రాయుడై మెగాస్టార్‌గా ఎదిగారని, ఎదిగే కొద్ది ఒదగమని గుణాన్ని అలవర్చుకొని సినీ ఇండస్ట్రీ మొత్తానికి పెద్ద దిక్కు అయ్యారని ఆయన అన్నారు. బ్లడ బ్యాంక్, ఐ బ్యాంక్‌లను స్థాపించి ఎంతో మందికి ప్రాణాలను కాపాడిన వారే ఉన్నారని అదేవిధంగా కరోనా సమయంలో సినీ పరిశ్రమలోనే నటినటులందరిని ఆదుకున్న విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వెంకటమ్మకు ట్రైసైకిల్ పంపిణీ

**టంగుటూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త**



వికలాంగురాలైన ఎద్దు వెంకటమ్మకు జిల్లా ప్రతిభావంతుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ జి.అర్చన చేతుల మీదుగా వెంకటమ్మకు సోమవారం ట్రైట్ సైకిల్ పంపిణీ చేయడం పట్ల పలువురు వైకాపా నాయకులు మన్నం వెంకయ్య తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఆది వారం వైకాపా కొండపి నియోజకవర్గ ఇంఛార్జి జరుగుమల్లి మండలంలోని చిలకూరిపాడు గ్రామంలో వెంకటమ్మ ఆవేదన పట్ల స్పందించిన అశోక్‌బాబు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్ళగా స్పందించిన ఏడీ అర్చనను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మన్నం వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కరుణాకర్ ఆత్మహత్యకు బాద్యులపై అట్రాసిటి కేసు అమలు చేయాలి

**టంగుటూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త**

నెల్లూరు జిల్లా కావలి మున్సిపాలిటీ పరిధిలోని ముసునూరు గ్రామంలో చెరువులో చేపల పెంపకం ఆధారంగా జీవిస్తున్న ఆ గ్రామ దళిత యువకుడు అయిన కరుణాకర్ ఆత్మహత్యకు కారుకులైన వైకాపా నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, సురేష్‌రెడ్డిలపై వెంటనే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. దళిత ఓట్లతో గద్దెనెక్కిన జగన్‌మోహన్‌రెడ్డి దళితులపైనే ప్రతి రోజు రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట హత్యలు, బానబంగాలు, దాడులు జరుగుతున్నాయని ఇకపై ఇలాంటివి పునరావృతం కాకుండా జగన్‌మోహన్‌రెడ్డి బాద్యులపై కఠినచర్యలు తీసు కోవాలని, ఇలాగే దాడులు కొనసాగితే భవిష్యత్తులో జగన్‌మోహన్‌రెడ్డికి ఆ దళిత బహుజనులే ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్తారని, విషయాన్ని తీవ్ర ఖండిస్తూ వారు సోమవారం టంగుటూరులో పత్రికా ప్రకటనలో తెలిపారు.తెలిపిన వారిలో ధన్యాసి బ్రహ్మానందం, కసుకూర్తి భాస్కర్, శ్రీను, సుధాకర్, దయానందం, బ్రహ్మయ్య, రవీంద్ర దళిత బహుజనులు ఖండిం చిన వారిలో ఉన్నారు.

## హత్యానిందితుల విడుదల ఖండించిన జస్టిస్

**మార్కాపురం టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త**

ఒంగోలు నగర ఎంపీజే సభ్యుల సమావేశం స్తానిక ఇస్లాం పేటలోని కార్యాలయం వద్ద జరిగింది. ముఖ్య అతిధిగా ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోద్రా సంఘటన అనంతరం ముష్కరులు మూకుమ్మడి దాడులు నిర్వహించి ఆడవారిమానాలను, సామూహిక గృహదహనాలు, కడుపులోని పిండాలను సైతం కత్తులతో పొడిచి చంపిన దుర్మార్గపు ఘటన మనం చేశాము. ఆ సందర్భంలో తన మూడున్నరేళ్ల కూతురిని తన కళ్ల ముందే బండకేసి కొట్టి చంపి తన కుటుంబంలోని 14మందిని



క్రూరత్వంగా చంపి, ఐదు నెలల గర్భిణీ అయిన ఆమెపై సామూహిక అత్యాచారం చేసిన కొన ఊపిరితో చచ్చి బ్రతికి వారికి వ్యతిరేకంగా 17సంవత్సరాలు న్యాయస్థానంలో అవిశ్రాంతంగా పోరాటం చేస్తే న్యాయస్థానం దోషులను జీవితఖైదు విధించింది. అటువంటి నీచుల్ని భారతదేశం స్వాతంత్ర్యం సాధించి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆజాదికా అమృత్ మహోత్సం సందర్భంగా కేవలం అగ్రవర్ణాలు అనే కోణంతో సిగ్గ, లజ్జ వదిలిపెట్టి ఆగష్టు 15న మంచి ప్రవర్తన కలిగినందున విడిచిపెట్టామని గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వంవిడుదల చేయడం ప్రజాసా వ్యామ్యాన్ని, రాజ్యాంగాన్ని అవమానించడమే అవుతుందని, భేడి పడావో.. భేటి పడావో నినాదం ఇచ్చి, భరతమాతకు జై అనే కుహనా దేశబక్తులు స్త్రీ జాతికి ఇచ్చే గౌరవం ఇదేనా అని ఎంపీజే ప్రశ్నింస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా ప్రధాన కార్యదర్శి పఠాన్ కరీం కాన్, ఒంగోలు నగర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రవూఫ్, సయ్యద్ ఇస్మాయిల్, మసూద్, ఇర్ఫాన్, షేక్ షకీల్, షేక్ గౌస్, షేక్ మునింద్ తదితరులు పాల్గొన్నారు.

# అదనపు తరగతులకు నిర్మాణానికి ఎంపీపీ, జడ్పీటీసీ శంకుస్థాపన





**పామూరు టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త**

రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విశేషంగా కృషిచేసు_న్నారని, అందులో భాగంగా నాడు-నేడు పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి పాఠశాల రూపురేఖలను అత్యంత సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో చిన్నారులు విద్యనభ్యసించేందుకు అనేక సరికొత్త హంగులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం మన ఆంధ్రరాష్ట్రప్రజలు చేసుకున్న అదృష్టంగా బావించాలని ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి, జడ్పీటీసీ చప్పిడి సుబ్బ య్య, మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, సర్పంచ్ అల్లూరి రాగమ్మ, వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు, ఉపసర్పంచ్ యాదాల సాయి కిరణ్, ఒమేగా విద్యాసంస్థల అధినేత కల్లూరి రామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత రాంబాబు, వైస్ ఎంపీపీ షేక్ రషీద్‌లు పేర్కొన్నారు. స్థానిక కేజీబీవీ పాఠశాల నందు ఇటీవల మంజూరైన ఇంటర్మీడియట్ విద్యారుథలకు అవసరమైన అదనపు తరగతులతో పాటు నర్రమారెళ్ళ, వగ్గంపల్లి, వీరభ్రాపురంలలో నాడు-నేడుకింద మంజూరైన అదనపు తరగతులకు సోమవారం నాడు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులు, విద్యావంతులైన రోజే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందన్న ఏకైక సిద్ధాంతాన్ని నమ్మిన జగన్‌మోహన్‌రెడ్డికి ఆంధ్రరాష్ట్రప్రజలు రుణపడి ఉండాలన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తెచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రశంసించారు. నిత్యం ప్రజా సేవ తప్ప వేరే ధ్యాస లేని ముఖ్యమంత్రిని దేశంలోని ఇతర ముఖ్యమం త్రులు ఆదర్శంగా తీసుకుంటున్నారని అన్నారు. ఈనాడు ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యకు అవసరమైన నిధులను సమకూరుస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రపంచ మేధావులు సైతం కొనియాడబడుతుండటం పత్రికల ద్వారా చూస్తున్నామన్నారు. పచ్చచానెళ్లు, వారి అనుబంధ మీడియా పిచ్చి రాతలు రాయడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ఎన్నికల ముందు పాదయాత్రలో ప్రజలు పడుతున్న బాధలను స్వయంగా చూసి వారికి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ పేద ప్రజల కళ్లల్లో ఆనందాన్ని నింపుతున్న వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, 2024 ఎన్నికల్లో 175 నియోజకవర్గాలను కైవసం చేసుకునే విధంగా ఈ కార్యక్రమంలో మండల బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, షేక్ ఖాదర్‌భాషా, వైసీపీ మండల అధ్యక్షురాలు జమీలాబేగం, సింగిల్ విండో డైరక్టర్ షేక్ సలీం, రెండో ప్రాదేశిక మెంబరు ఆకుపాటి వెంకటేష్, వార్డుమెంబర్లు షేక్ నాయబ్‌రసూల్, యువనేత జగదాబి సునీల్, షేక్ ఈనాడు హాజీగౌష్, 4వ ఎంపీటీసీ షేక్ అబ్దుల్లా, ముస్లిం మైనార్టీ నాయకులు కాదర్‌భాషా, బారా షరీఫ్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్‌రసూల్, అంజిరెడ్డి, ఎంపటీ రసూల్, మాజీ ప్రధానోపాధ్యాయులు జొన్నలగడ్డ గోవిందయ్య, కస్తూరిబా ప్రిన్సిపాల్ శైలజ, ఉపాధ్యాయులు మెడబలిమి ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలతో మమేకమై భాగస్తులయితే చాలా తృప్తి

### - కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్

**కనిగిరి, ఆగస్టు 22, ప్రభాతవార్త**

నాయకులు ఎవరైనా ప్రజలతో మమేకమైన వారి యొక్క సమస్యలను తెలుసుకొని సమస్యలు పరిష్కారంలో భాగస్వాములైతే చాలా తృప్తిగా ఉంటుందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ అన్నారు.



సోమవారం ఐదో వార్డు చింతలపాలెం హరిజనపాలెంలో పర్యటనలో భాగంగా చైర్మన్ అబ్దుల్ గఫూర్ మాట్లాడుతూ వార్డుల్లో ప్రజలతో కలిసి వారి యొక్క సమస్యలను తెలుసుకొని వారితో మమేకమై వారి యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తే చాలా తృప్తికరంగా ఉంటుందని, కావున ప్రతి నాయకుడు ఎప్పుడు ప్రజల్లో ఉంటేనే బాగుంటుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ చెన్నకేశవులు, సచివాలయం శానిటరీ సెక్రటరీ రమణారెడ్డి, కౌన్సిలర్ ఎర్రబెల్లి దేవరాజు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పిన్నెల్లితో కలిసి అన్నదాన సత్రాన్ని ప్రారంభించిన దేవకి

**కనిగిరి, ఆగస్టు 22, ప్రభాతవార్త**



మాచర్ల, దుర్గి మండలం అడిగొప్పల శివారులో పల్నాని ప్రజలు ఇలవేల్పు నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి దేవాలయం సమీపంలో మూడు కోట్ల రూపాయలతో ఆర్యవైశ్య అన్నదానసత్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో కలిసి వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. దేశవ్యాప్తంగా పుణ్యక్షేత్రాల్లో అనునిత్యం వేలాది మంది భక్తులకు వాసవి సత్ర సముదాఅల ద్వారా ఉచిత భోజన సదుపాయం కల్పించడం గొప్ప విషయమని, దేవకి వెంకటేశ్వర్లను అభినందించారు. దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిదానం శ్రీ లక్ష్మీ అమ్మవారు కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా, రెండు తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిగా వచ్చే అమ్మవారి భక్తులకు వసతి, అన్నదాన సౌకర్యం కల్పిస్తున్నందుకు కమిటీ సభ్యులను అభినందించారు. దేవాలయం ఆవరణలో అధ్యక్షులు పోలిశెట్టి పిచ్చయ్య ఆధ్వర్యంలో అన్నదానం సత్రం ఏర్పాటు చేయడం శుభపరిణామం అని అన్నారు. సేవ చేయడంలో ఆర్యవైశ్యులు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. ఆర్యవైశ్యులు నిర్వహించే సత్రాల పరిధిలో ఉన్న ఆస్తులను సత్రాలకే చెందేటట్లు గతలో జీవో ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్రం ప్రధాన కార్యదర్శి ఊటుకూరి నరసింహారావు, మారం వాసు, కలువాయి ప్రసాద్, పోలిశెట్టి శ్రీనివాసులు, వాసవి సత్ర సముదాయాల సభ్యులు చించర్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## చెత్తరిక్షాలు అందజేత

**కనిగిరి, ఆగస్టు 22, ప్రభాతవార్త**



కనిగిరి మండలంలోని గ్రామ పంచాయతీలకు జగనన్న స్వచ్ఛ సంకల్పం పథకం ద్వారా చెత్త రిక్షాలు దంతులూరి ప్రకాశం, ఎంపీపీ పంపిణీ చేశారు. సదరు కార్యక్రమంలో ఈవోఆర్డీ అన్నమ , ఏవో ఫ్రాన్సిస్‌బాబు పాల్గొన్నారు.

## డ్రోన్ ద్వారా భూముల రీసర్వే

**చీరాల, ఆగస్టు 22, ప్రభాతవార్త**

ఇకపై డ్రోన్‌ల ద్వారానే భూముల ను రీసర్వే చేయను న్నట్లుగా చీరాల ఆర్డీవో సరోజిని, చీరాల తహాశీల్దార్ జె. ప్రభాకరరావులు తెలిపారు. సోమవారం భూముల రీసర్వేను డ్రోన్ ద్వారా చేపట్టే కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ రీసర్వే కార్యక్రమంలో సర్వేయర్ బాలాంజనేయులు, గ్రామ సర్వేయర్స్, వి.ఆర్.ఒలు, తదితరులు పాల్గొన్నారు.



## చిరంజీవి జన్మదినం - అభిమానుల రక్తదానం

**చీరాల, ఆగస్టు 22, ప్రభాతవార్త**



సినీ హీరో చిరంజీవి జన్మదినం సందర్భంగా చీరాలలోని పలు అభిమాన సంఘాల వారు సేవా కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా కేక్‌లు కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. చీరాల వాడరేవు గ్రామంలో జనసేన ఆధ్వర్యంలో రక్తదానం చెవిటివారికి వైద్యసేవల శిబిరాన్ని ప్రారంభించారు. కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా 20 మందికి పైగా అభిమానులు రక్తదానం చేయడం గమనార్హం. అలానే చెవిటి వారికి ప్రత్యేకమైన వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమానికి జనసేన జిల్లా కార్యదర్శి గూడూరి శివరామప్రసాద్, పి. శ్రీనివాసరావు, టి. విజయ్, జి. చిన్నారావు, డి. శ్యాంబాబు, బి. వెంకటేష్, ఎం. మహేష్, జి. రాంబాబు, యస్. ఏసుబాబు, వాడరేవు గ్రామానికి చెందిన నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చీరాలలో నిర్వహించిన మరో కార్యక్రమంలో చిరంజీవి జన్మదినం కార్యక్రమాలను ఎంతో ఘనంగా నిర్వహించారు. తమ అభిమాన హీరో చిరంజీవి 60 సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా తమ హీరో ఆయురారోగ్యాలనతో ఉండాలనీ, ఇటువంటి పుట్టిన రోజు వేడుకుల మరిన్ని జరుపుకోవాలని నినాదాలు చేసారు. అనంతరం కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేసి సందడి వాతావరణాన్ని సృష్టించారు. కార్యక్రమంలో రామకోటి, జి. కిరణ్‌బాబు, పి. సరేస్‌బాబు, డి. రమేష్‌బాబు, బి. కిరణ్, టి. పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేష్ ఆధ్వర్యంలో వైసిపిలోకి వలసలు

**చీరాల, ఆగస్టు 22, ప్రభాతవార్త**



మనమందరం కలసి మరలా జగన్‌నన్నను సి.యం చేయడమే ధ్యేయంగా పనిచేసయాలని కరణం వెంకటేష్‌బాబు పిలుపునిచ్చారు. సోమవారం చీరాల వైయస్సార్‌సిపి ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబు ఆధ్వర్యంలో నియోజక వర్గ పరిధిలోని పందిళ్ళపల్లి పరిసర ప్రాంతాలకు చెందిన వందలాదిమంది సోమవారం కరణం వెంకటేష్‌బాబుని కలసి వారి మద్దతుని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆ ప్రాంతానికి చెందిన ఆవుల అశోక్, ఖాదర్ మస్తాన్, నాని, సతీష్‌లు ముఖ్యభూమిక పోషించినట్లుగా తెలిపారు. వెంకటేష్‌బాబుకు గజమాలను వేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ మనమంతా రానున్న ఎన్నికల్లో జగనన్నకు మద్దతుగా నిలచి మరలా జగన్‌మోహన్‌రెడ్డిని సి.యం చేసే వరకూ, ఇప్పటి కంటే అధికంగా అసెంబ్లీ స్థానాలు సాధించేందుకు ప్రతి ఒక్కరూ అంకిత బావంతో కృషి చేయాలనీ పిలుపు నిచ్చారు.

## జంజనంను పరామర్శించిన కరణం వెంకటేష్

**చీరాల, ఆగస్టు 22, ప్రభాతవార్త**



చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావుకి కాలికి స్వల్ప గాయమై విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా చీరాల వైయస్సార్‌సిపి ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబు మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావుని వారి గృహానికి వెళ్ళి పరామర్శించారు. కాలికి ఫ్యాక్చర్ ఎలా అయ్యిందీ, ట్రీట్ విధానం ఎలా ఉంది... ప్రస్తుతం ఎంతకాలం రెస్ట్ అవసరం తదితర అంశాలను గూర్చి వివరంగా అడిగి తెలుసు కున్నారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావుని పరామర్శించిన వారిలో కరణం వెంకటేష్ వెంట వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

## ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

**ఒంగోలు టౌన్, ఆగస్టు 22,ప్రభాతవార్త**

ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణలో భాగంగా ఈనెల 24న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్, 26న ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలు విద్యార్థులు చదివిన కళా శాలలోనే ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట దాకా నిర్వహిస్తున్నట్లు ఆర్ఐఓ సైమన్ విక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కూండ్లవారి గృహప్రవేశం కార్యక్రమంలో దారపనేని

**పామూరు టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త**

నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం కాకోల్లవారిపల్లి గ్రామంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సమీప బంధువు సోదరి సమానమైన కూండ్ల లక్ష్మీ రాజ్యం శ్రీనివాసరావు దంపతులు నూతనంగా నిర్మించుకున్న భవనానికి దారపనేని చంద్రశేఖర్ ముఖ్య అతిధిగా పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



మద్దినేని అభిరాం కొల్ల కృష్ణయ్య, కొల్లా చిన్నబాబు, సంధిరెడ్డి వేణుగోపాల్ చౌదరి, రాయవరపు మల్లిఖార్జున చౌదరి, బంధుమిత్రులను, శ్రేయోభిలాషులను ఆప్యాయంగా పలకరించి తన సోదరి లక్ష్మీరాజ్యం గృహ ప్రవేశానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి రాయవరపు మల్లిఖార్జనచౌదరి ధన్యవాదాలు తెలిపారు. బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు అత్యధిక సంఖ్యలో పాల్గొని లక్ష్మీరాజ్యం శ్రీనివాసరావు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. పామూరు సింగల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, పామూరు మాజీ సర్పంచ్ కావిటి సుబ్బయ్య, నుచ్చుపొద ఫిషర్ మెన్ సొసైటీ మాజీ అధ్యక్షులు కొలూరి ఖాజా రహమతుల్లా అత్యధిక సంఖ్యలో పాల్గొని లక్ష్మీ రాజ్యం దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## గొట్టిగుండాల వారి వివాహ వేడుకల్లో దారపనేని, బైరెడ్డి

**పామూరు టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త**



గొట్టిగుండాల సుబ్బరాయుడు, సురేఖ దంపతుల ఏకైక పుత్రుడు చిరంజీవి అనుదీప్, మెంతం వేణుగోపాల్‌రెడ్డి, సుశీల ప్రథమ పుత్రిక కల్పనల వివాహం మృగశిర నక్షత్ర యక్త మేషలగ్న పుష్కరాంశమునందు నెల్లూరు జిల్లా వింజమూరులోని ఎస్‌వి కన్వెన్షన్ నందు ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, రాయవరపు వెంకటరత్నం(ప్రిన్సిపాల్), గొడుగులూరి రామకృష్ణ(టీచర్), చంద్ర ఉమామహేశ్వరరావు, బత్తిన రాజేంద్రప్రసాద్, కాకర్ల సాయిబాబా, పావులూరి లక్ష్మీ నారాయణ ధనంకుల రవి, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు అత్యధిక సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## బండలాగుడు పోటీలు ప్రారంభించిన రమణారెడ్డి

**కొమరోలు, ఆగస్టు 22, ప్రభాతవార్త**



కొమరోలు మండలం సూరవారిపల్లి గ్రామంలో పీర్ల పండుగను పురస్కరించుకుని నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు వైఎస్సార్ సీపీ నాయకులు కామూరి రమణారెడ్డి ప్రారంభించారు. ముందుగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పీర్లను దర్శించుకుని పూజలు నిర్వహించిన అనంతరం ఆయన బండలాగుడు పోటీలు ప్రారంభించారు. బండలాగుడు పోటీలలో విజయం సాధించిన ఎడ్లజతకు ప్రథమ బహుమతి రూ.50వేలు నగదును అందించనున్నారు. అందిస్తున్న రూ.50వేలు రూపాయల బహుమతికి ఆయన దాతగా వ్యవహారిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పీర్లపండుగలో మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

**కొమరోలు, ఆగస్టు 22, ప్రభాతవార్త**




కొమరోలు మండలం సూరవారిపల్లి గ్రామంలో పీర్లపండుగ సందర్భంగా గ్రామంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్‌రెడ్డి, వైసీపీ నాయకులు పిడతల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పీర్ల చావిడిని సందర్శించారు. ఈ సందర్భంగా పీర్లకు పూజలు నిర్వహించారు. ముందుగా గ్రామస్తులు వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను పిడతల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ తన హయాంలో గ్రామీలన్నీ ఎంతో అభివృద్ధి చేశామని అన్నారు. ప్రస్తుతం గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో వేమారెడ్డి వెంకటరామరెడ్డి, ప్రతాప్, మహబూబ్ పీరా,భాషా,సర్పంచ్ బోయిల్లా కాశమ్మ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలైన ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి

**పామూరు టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త**

ఆ మండలాన్ని పరిపాలించే ఎంపీపీ లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి సోమవారం ఉపాధ్యాయురాలి అవతారమెత్తారు. మండలంలోని నర్రమారెళ్ళ ఎంపీపీ స్కూల్ నందు స్కూల్‌ను తనిఖీ చేసిన ఆమె విద్యార్థులతో గంటసేపు కాలక్షేపం చేశారు. వారి నుండి ప్రతిభాపాఠవాలను చిరుప్రశ్నల ద్వారా అడిగి తెలుసుకున్నారు. మన దేశభక్తి నాయకుల పేర్లు, స్వాతంత్ర్య సమరంలో



అశువులు బాసిన అమరవీరుల త్యాగాల గురించి చిన్నారులకు తెలియ జేశారు. చిన్నారుల్లో ఉన్న విద్య, నైపుణ్యాన్ని విద్యార్థులను అడిడి తెలుసుకున్నారు. ఇష్టపడి చదవాలని, కష్టపడి కాదని బోధించారు. ప్రతి ఒక్కరూ సృజన శక్తితో ముందుకు సాగాలని వారికి పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల హాజరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల సమయ పాలన పాటించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు చేస్తున్న కృషిని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

